# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 24 మార్చి, 2024 | పేజీలు : 07


## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/కాజీపేట:** హనుమకొండ జిల్లా కాజీపేట దర్గాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న సందర్భంగా శనివారం పాఠశాలలో కొనసాగుతున్న పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే సోమిడిలోనూ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గదుల్లో తిరుగుతూ పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా గమనించారు. విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. సిసి కెమెరాల నిఘాలో పకడ్బంధీగా పరీక్షలు నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్‌లకు కలెక్టర్ సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా తూచా తప్పకుండా నిబంధనలు అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలన్నారు. అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక తహశీల్దార్ బావ్ సింగ్ ఉన్నారు.

# కరువు కబలిస్తోంది..! గొర్రెలకు మేతైన వరి చేను



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ జిల్లాను మరోసారి కరువు కాటేసింది. వరి పొలాలు ఎండిపోతుండడంతో రైతన్న కన్నీరు పెడుతున్నాడు. భూ గర్భ జలాలు పడిపోయి వరి పొట్టదశలోనే మాడిపోతుంది. దీనితో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులు పశువులు, గొర్రెల్ని మేపుతున్నారు. సర్వాయిపాపన్న కోట నిర్మాణం చేసుకొని రాజ్యాన్ని పాలించి ఖిలాషాపురంలో ఓ రైతు మూడు ఎకరాల పొలం ఎండిపోవడంతో దిక్కుతోచక గొర్రెల్ని మేపడం కన్నీరు పెట్టించింది. శనివారం జరిగిన ఈ సంఘటన అనేక మంది గుండెలు చలించేలా చేసింది. ఖిలాషాపురం గ్రామానికి చెందిన కావటి యాదగిరికి ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈయన వ్యవసాయంతో పాటు గొర్రెల్ని, మేకల్ని విక్రహిస్తుంటారు. ఐదు ఎకరాల్లో మూడు ఎకరాలు వరి నాటారు. పంట మరో నెల రోజుల్లో చేతికి రానుంది. పొట్ట దశ వీడి గొలుసు బయటకు వస్తుంది. ఈ దశలోనే భూగర్భ జలాలు పూర్తిగా పడిపోయాయి. ఇన్నాళ్లు వరుస తడులు పెట్టగా రెండు ఎకరాల వరకు ఎండిపోయింది. పైన పచ్చగా ఉన్నా భూమి పగుళ్లు పట్టింది. ఇక పొలం పారే పరిస్థితి కూడా లేదు. దీనితో ఆ రైతు శనివారం తన గొర్రెలి పంట పొలం తోలి మేపాడు. ఖిలాషాపురం ఒక్క గ్రామంలోనే కాదు జనగామ జిల్లాలో అనేక చోట్ల ఇదే పరిస్థితి.

**జిల్లాలో ఐదువేల ఎకరాలకు పైగా ఎండి వరి పంట**

జనగామ జిల్లాలో ఇప్పటికే ఐదు వేల ఎకరాలకు పైగా వరి పంటలు ఎడిపోయాయి. బోర్లు, బావుల్లో నీరు ఇంకిపోయింది. రెండు వందల నుండి నాలుగు వందల మీటర్ల లోతుకు నీరుపడిపోయింది. గత ఏడు మాసాలుగా వర్షాలు లేకపోవడంతో చెరువులు,కుంటలు సైతం ఎండిపోయాయి. రిజర్వాయర్లలో నీరు లేని పరిస్థితి. దీనితో పంటలు రోజు రోజుకు ఎండిపోతున్నాయి. గత మూడు మాసాలుగా పంటల్ని కంటికి రెప్పలా కాపాడుకున్న రైతులు ఇప్పుడు ఎండిపోతుంటే కన్నీరు పెడుతున్నారు. వర్షం వస్తుందేమో అని ఆకాశం వైపు చూసేవారు కొందరైతే రిజర్వాయర్‌లోకి నీరైనా వస్తుందా అని చూసే వారు కొందరు. పరిస్థితి ఇలానే ఉంటే 80 శాతానికి పైగా వరి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది.

# వామ్మో..ఎండలు భానుడి భగ..భగ..



మార్చిలోనే మండుతున్న ఎండలు

40 డిగ్రీలు దాటుతున్న వేడి

**ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఈ సంవత్సరం మార్చిలోనే ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 11 గంటలు దాటిందంటే భానుడి ప్రతాపం చూపిస్తున్నాడు. సుమారు 39,40 డిగ్రీ ల కు పైగాఉష్ణో గ్రతలు నమోదు అవుతున్నాయి.అదే విధంగా భూపాలపల్లి పారిశ్రామిక ప్రాతం కావడం వల్ల ఇంకా వేడి ఎక్కువగా నమోదు అవుతంది. ఒక పక్క బొగ్గు గనులు,మరొక పక్క కెటిపిపి జెన్కో ఉత్పత్తి కేంద్రం ఈ ప్రాతంలో ఉంటం వల్ల ఎండలు మండతున్నాయి.గత వారం రోజుల నుండి భూపాలపల్లి ప్రాంతంలో అధిక ఉష్ణో గ్రతలు నమోదవుతున్నాయి. దీంతో 11 గంటల తరువాత భూపాలపల్లి జిల్లా కేంద్రం నిర్మానుషంగా మారు తుంది. గత సంవత్సరంలో మార్చిలో 35 డిగ్రీల ఎండలు నమోదు కాగా ఈ సారి మార్చిలోనే 40 డిగ్రీలుకావటంతో గత సంవత్సరం కంటే 5 డిగ్రీల ఎండలు అధికంగా నమోదు అయ్యాయి.ఈ ఎండల వల్ల ప్రజలు బయటికి రావాలంటే నే బెంబెలేత్తిపోతున్నారు. ఉదయం పూటనే వారి యొక్క పనుల నిమిత్తం బజారుకు వచ్చి మధ్యాహ్నాం వరకు వారి పనుల ను ముగించుకొని తిరిగి ఇండ్లలోకి వెళ్లుతున్నారు. దీంతో పట్టణంలోని ప్రధాన రోడ్లు అంబేద్కర్,కాళోజి సెంటర్లు బోసిపోతున్నాయి. రోడ్లపై ప్రజలు ఎవరు కనబటం లేదు.మార్చి నెలలోనే ఇంత ఎండలు కొడితే వచ్చే ఏప్రీల్,మే నెలలో ఎలా ఎంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ ఎండలకు బయటికి వచ్చే ప్రజలు సీతలపానియాలకు ఆశ్రయించడంతో జ్యూస్ సెంటర్లకు ఎక్కువ గిరాకి రావటం జరుగుతుంది.మండుతున్న ఎండలకు అల్లాడిపోతున్న ప్రజలు కొబ్బరి బొండారం, జ్యూస్,వాటర్ మాలాన్ లాంటి వాటికి ఎక్కువగా అవాటు పడుతున్నారు.దీంతోపండ్లు జ్యూస్ సెంటర్ల అమ్మకాలు జరుగుతు న్నాయి. ఇలాంటి తరుణంలో అత్యవసరమైతేనే బయటికి రావాలని,బాలింతలు,చిన్నపిల్లలు వృద్దులు మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. బయటికి వెల్లేవారు తెలపు రంగు దుస్తులను దరించాలని,శరీరాన్ని డిహైడ్రేషన్ కాకుండా చూడాలని అల్కహాలు,టి,కాఫి,కూల్ డ్రింక్స్ ఉప్పు,కారం నూనే తో డిప్రై ఆహార పధార్థాలు తీసుకోవద్దని, తగిన జ్రాత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



# నాలుగు కిలోల గంజాయి స్వాధీనం..



**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలంలోని పోన్నాల గ్రామ పరిధిలోని బట్టిరామన్నపల్లి బస్టాండ్ చౌరస్తాలో సుమారు లక్ష రూనాయల విలువ చేసే 4కిలోల 199గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎసిపి మధు,త్రీటౌన్ సిఐ విద్యాసాగర్,ఎస్ఐ విజయ్‌సాగర్‌లు తెలిపారు. శనివారం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి మధు మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు కొండపాక మండలం సిరిసినగండ్ల గ్రామం నుండి గంజాయి తీసుకొని ముగ్గురు యువకులు వస్తున్నారన్న సమాచారంతో బట్టిరామన్నపల్లి బస్టాండ్ వద్ద ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితులనుండి గంజాయితోపాటు మూడు సెల్ పోన్లు,రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ముగ్గురిపై గతంలో మోటర్ సైకిళ్ల దొంగతనాలు,గంజాయి విక్రయంపై కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. చిన్న,చిన్న ప్యాకెట్లుతోపాటు పెద్ద ప్యాకెట్ల వరకు గంజాయి విక్రయం జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురు నిందితులను విచారించగా మరో ఇద్దరు కూడా ఉన్నట్లు చెప్పారని వారు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పై నింధితులపై ఇప్పటికే పలు కేసులు ఉండడంతో పిడి యాక్ట్ పెట్టే అవకాశం ఎందని ఎసిపి అన్నారు. అదుపులోకి తీసుకున్న నిందితుల వివరాలను ఎసిపి వెల్లడించారు. సుక్కసారి భానుప్రసాద్() మహబూబ్‌నగర్ జిల్లా ప్రస్తుత నివాసం సిరిసినగండ్ల,బోయిని నరేష్()అహ్మదీపూర్ గజ్వేల్ మండలం,అర్కల శేఖర్()అహ్మదీపూర్ గజ్వేల్ మండలంకు చెందిన వారని తెలిపారు. సిఐ విద్యాసాగర్ గంజాయి మూఠాను ఎస్సై విజయ్ భాస్కర్‌ను అఫ్జల్, శ్రీనివాస్‌లను ఎసిపి అభినందించారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/కేసముద్రం:** శుక్రవారం చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, చట్టం దృష్టిలో అందరూ సమానమని, చట్టాన్ని ఉల్లంగిస్తే శిక్షలు తప్పవని, ఈరోజు కేసముద్రం మండలం తాల్లపూస పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతూ జడ్జి చెప్పారు. మోటారు వాహనాల చట్టం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సు,ఇన్సూరెన్స్ తీసుకోవాలని హెల్మెట్ తప్పకుండా ధరించాలని అది మీకు మీపైన ఆధారపడిన మీ కుటుంబ సభ్యులకు రక్షణ కల్పిస్తుందని ఆటోలో వెళ్లినప్పుడు డ్రైవర్ తో పాటు నలుగురు మాత్రమే ప్రయాణించాలని అంతకంటే ఎక్కువ మంది ప్రయాణించకూడదని అనుకోని ప్రమాదం సంభవిస్తే ఇన్సూరెన్స్ కవరేజ్ రాదని మీరు మీ కుటుంబ సభ్యుల వీధిన పడతారని తెలియజేశారు. పోక్సో చట్టం గురించి మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో ఆడపిల్లలు, ప్రత్యేకంగా స్త్రీల పైన అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని తెలియని వారి పట్ల ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా జడ్జి తెలియజేశారు. మెయింటెనెన్స్ చట్టం గురించి వివరిస్తూ ఈ రోజుల్లో చాలామంది కనిపెంచిన తల్లిదండ్రులను, కట్టుకున్న భార్యను, పిల్లలను నిర్లక్ష్యం చేస్తూ వారిని వదిలేస్తున్నారు. అలాంటి బాధితులు ఎవరైనా ఉంటే 125 సిఆర్పిసి క్రింద భరణం కోరే హక్కు ఉంటుందని తెలియజేశారు. ఉచిత న్యాయ సహాయం గురించి జడ్జి వివరిస్తూ ఎవరైనా బాధితులు తమ తమ ఆర్థికలేమి కారణాల వలన న్యాయాన్ని పొందలేక పోయినట్లయితే, న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని కారణంగా న్యాయాన్ని పొందలేక పోయినట్లయితే వారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయవాదిని నియమించుకుని న్యాయాన్ని పొందవచ్చు. అదేవిధంగా ప్రి లిటిగేషన్ కేసుల ద్వారా కూడా న్యాయాన్ని పొందే అవకాశం ఉంది. సదస్సు జరుగుతున్నటువంటి సందర్భంలో గ్రామ ప్రజలు తమ గ్రామములో వీధి కుక్కలు, కోతుల బెడద ఎక్కువగా ఉందని వారినుండి గ్రామస్తులను కాపాడే విధంగా చర్య తీసుకోగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, కేసముద్రం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వంశీధర్,కానిస్టేబుల్స్ సత్యనారాయణ, కోర్టు కానిస్టేబుల్ నరేందర్, మొదలైన వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## మదన్‌రెడ్డి అభిమానుల్లో ఉత్కంఠ



**ప్రజాపక్షం/కొల్చారం:** మెదక్ జిల్లా నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజక వర్గ టికెట్ విషయంలో మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి, మదన్ రెడ్డి నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడ్డ విషయం అందరికి తెలిసిందే. చివరి నిమిషంలో బిఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీత రెడ్డి పేరు ఖరారు చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు గులాబీ అధినేత కేసిఆర్ తో మాట్లాడి మదన్ రెడ్డికి వచ్చే లోకసభ ఎన్నికల్లో మెదక్ నుంచి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇస్తామని బిఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం హామీ ఇచ్చిందని మదన్ రెడ్డి అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో మదన్ రెడ్డికి ఇవ్వకుంటే నర్సాపూర్ నియోజకవర్గం అభిమానులు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు ధర్నాలు చేశారు. ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి మెదక్ ఎంపీ టికెట్ ఇవ్వకుంటే ఆయన అభిమానులు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.

## మొక్కజొన్న పంటలో కోత ప్రయోగం



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** కౌడిపల్లి మండల పరిధిలో లింగంపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఇందులో భాగంగా పంటలోని 5x5 మీటర్ల పంట కోత ప్రయోగం కండీలను కోతచేసి తుకం వేయగా 15 కేజీల 600 గ్రాముల దిగుబడి వచ్చింది వచ్చిన దిగుబడి ఫలితాలను పై అధికారులకు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ దివ్య శ్రీ, ఏఎస్ఓ నర్సింలు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శని త్రయోదశి మహోత్సవం



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శనివారం శని త్రయోదశి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజామున వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి ఉత్సవానికి అంకురార్పణ చేయగా, అనంతరం విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు శనీశ్వరుడికి తైలాభిషేకం నిర్వహించారు. కాగా మకర, కుంభ, మీనా, వృశ్చిక, కర్కాటక తదితర రాశులు కలిగిన భక్తులు తెల్లవారుజాము నుండే క్షేత్రానికి తరలిరాగా, సాయంత్రం వరకు తైలాభిషేకాలు జరిగాయి. కాగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేశారు. ఆలయ సముదాయానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేయగా, శ్రీ విద్యా సరస్వతి, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య క్షేత్రం, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర క్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. శని త్రయోదశి మహోత్సవం పురస్కరించుకొని ఆలయ సముదాయంలో ఆధ్యాత్మిక వైభవం సంతరించుకోగా, చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యాల కల్పనలో నిమగ్నమయ్యారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి వల్లనే రైతులకు తీవ్ర అన్యాయం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** గత బీఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వ వైఖరి వల్లనే ధరణి పేరిట భూముల దోపిడి జరిగిందని, రైతులకు తీరని అన్యాయం చేసారని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాష్ట్ర ధరణి పోర్టల్ కమిటీ సభ్యుడు కోదండ రెడ్డి ఆరోపించారు. శనివారం బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశ్వాపూర్‌లో ఆత్మహత్య చేసుకున్న రైతు కొమ్ముట రఘుపతి మృతదేహం వద్ద నివాళులర్పించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసారు. అనంతరం విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతు రఘుపతి కుటుంబం వీధిలో పడేలా జరిగిందని, ఆ కుటుంబానికి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా న్యాయపరంగా సహాయం చేస్తామని తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ కొలిపాక సుమన్, సర్వేయర్ రవీందర్‌లు నాలుగున్నర లక్షల లంచం తీసుకుని న్యాయం చేయకుండా పేద రైతు ప్రాణం తీసారని రెవెన్యూ మంత్రికి ఫిర్యాదు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు.వాట్సాప్‌లో రెవెన్యూశాఖ మంత్రికి వివరాలను పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ అధ్యక్షుడు పిన్నింటి నారాయణ రెడ్డి, వంచ వెంకట్‌రెడ్డి, మండల నాయకులు అలవాల ఎల్లయ్య, చెరుకూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం



**ప్రజాపక్షం/కొత్తగూడ:** భగత్ సింగ్, రాజ్‌గురు,సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తితో దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు భుర్క వేంకటయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత దేశ స్వతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేఖంగా ఉరికంభానికి ముద్దాడిన విప్లవ వీరులు అని కొనియాడారు. వారి స్పూర్తితో మోడి ప్రభుత్వం తిసుకోస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై ప్రజలు ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు మంగన్న, నర్సక్క, వెంకన్న, నారాయణరెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** నిత్య నిబంధన పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈనెల 30న జరిగే ఈస్టర్ పండుగ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ర్యాలీలో క్రైస్తవ విశ్వాసులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ప్రెసిడెంట్ నాథన్ కిరణ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ ప్రెసిడెంట్ నాథన్ కిరణ్, ఉపాధ్యక్షుడు దామెర ప్రకాష్, సెక్రటరీ జయకిషోర్, సెక్రటరీ ఆనంద్, ట్రెజరర్ ప్రవీణ్, సజీవ్, గౌరవ అధ్యక్షుడు ఏసన్న, రవీందర్, షాలోమ్ కుమార్‌పాల్, గౌరవ సలహాదారులు ఆర్వీ రత్నం, సురేందర్, సుధాకర్‌పాల్, దేవదాస్, శశిపీటర్, కమిటీ సభ్యులు జాన్, మత్తయి, కృపాల్, అనిల్, జయప్రకాశ్, ప్రవీణ్, దైవజనులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్‌లోని ముచ్చెర్లలో నిరుపేద కుటుంబానికి చెందిన మట్టెడ సబిత అనారోగ్య సమస్యలతో మృతి చెందగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి ఆమె మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తన వంతు సహాయంగా 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సూర ప్రమోద్, పులెంట్ల శ్రీధర్, చిర్ర రాజేష్, సతీష్ చారి, మట్టెడ కరుణాకర్, మట్టెడ శ్రవణ్, స్వామి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయానికి పంపు సెట్ మోటర్ అందజేత



**ప్రజాపక్షం/కొల్చారం:** కొల్చారం మండలం అంసానిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి బిజెపి నాయకుడు వాల్దాస్ రాధా మల్లేశం గౌడ్ శనివారం తన వంతు సహాయంగా పంపు సెట్ మోటార్ ను అందజేసినట్లు కొల్చారం మండలం బిజెపి అధ్యక్షుడు దయాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేశం గౌడ్ తో, దయాకర్ గౌడ్, భూత్ అధ్యక్షులు రవి గౌడ్, యాద గౌడ్, నర్సా గౌడ్, చంద్ర గౌడ్, ప్రవీణ్ గౌడ్ అంసన్ పల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు అవగాహన



**ప్రజాపక్షం/కొల్చారం:** కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల ఉపాధి హామీ పనులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీనివాసరావు, డిఆర్డిఓ లక్ష్మి, కొల్చారం ఎంపీడీవో నర్సింలు, ఏపీవో మైపాల్ రెడ్డి, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఫణీంద్ర, ఉపాధి హామీ పనులను పరిశీలించారు. మండలం లోని అప్పాజీపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎంజి ఎన్ఆర్‌పిజిఎస్ లో చేపడుతున్న ఫార్మేశన్ రోడ్డు (మట్టి రోడ్డు నిర్మాణం పని) కూలీలకు పని చేస్తున్న విధానం, చేయవల్సిన పని వేళలు, కొలతల ప్రకారం పరిమాణం, వేతనం గురించి అవగాహన చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస్ రావు, డిఆర్డిఓ లక్ష్మి, ఎంపీడీఓ నర్సింలు, ఏపీవో మహిపాల్ రెడ్డి, విఠల్, జీపీ స్పెషల్ ఆఫీసర్ ఫణీంద్ర, పంచాయతీ కార్యదర్శి, సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని మెదక్ జిల్లా పరిశ్రమల మేనేజర్ కృష్ణ మూర్తి తెలిపారు. స్థానిక కావేరి ఐరన్ స్టీల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ శంకరంపేట్ (ఆర్) అధ్వర్యంలో లో శనివారం ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిశ్రమల మేనేజర్ కృష్ణ మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వజ్రయుధం అని, ఓటు హక్కు ప్రతి ఒక పౌరుడు వినియోగించుకో వాలన్నారు. ఓటు హక్కు అందరికీ సమానం అని అన్నారు. ఓటు వేయడం వల్ల మాత్రమే దేశం లో మార్పు సాధ్యం అన్నారు. ఉద్యోగుల తో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో పరిశ్రమ యాజమాన్యం, పరిశ్రమ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసినఆర్డీవో



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండలం కేంద్రంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని శనివారం రోజున మెదక్ ఆర్డిఓ రమాదేవి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నిజాంపేట మండల వ్యాప్తంగా ధరణిలో ఉన్న సమస్యలను త్వరితగతినపరిష్కరించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎన్నికల నియమ నిబంధనలు పాటించి సర్వే రిపోర్ట్ అందించాలని తెలిపారు. నందిగామ గ్రామంలో పోలింగ్ బూత్ పాఠశాల పహరీగూడ బాత్రూంలో రోడ్డు వెడల్పు కారణంగా తొలగించినందున ఆ సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్ కుమార్, ఆపరేటర్ శ్రీకాంత్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



ప్రజాపక్షం/ఖానాపూర్: మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన కంగలి రమేష్ దశదినకర్మ కార్యక్రమానికి బిజెపి నర్సంపేట నియోజకవర్గ కమిటీ కన్వీనర్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.3వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండలాధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు, పాపన్న, చెన్నారావుపేట మండల నాయకులు దుంకదువ్వ రంజిత్, బిజెవైఎం నాయకులు విఘ్నేష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ప్రజాపక్షం/ఖానాపూర్: యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 93వ అమరవీరుల దినోత్సవం సందర్భంగా తలసేమియా చిన్నారుల కోసం రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్ హనుమకొండలో రక్తదానం శిబిరం ఏర్పాటుచేసి రక్తదాతలకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పి విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ప్రాణ త్యాగం చేసి ఈ రోజుకు 93వ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఈ మహానాయకులలోని దేశభక్తిని సామాజిక స్పృహని నేటి యువతలో నింపడానికి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినందుకు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్‌కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజులను శాలువాతో సన్మానించారు. గుల్లెపెల్లి శివకుమార్ ఆర్గనైజర్లను, రక్తదాతలను రెడ్‌క్రాస్ పాలకవర్గం పక్షాన అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్‌కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు, గుల్లెపెల్లి శివకుమార్, పాల్గొన్నారు.

## టెట్ అర్హత ఫీజును తగ్గించాలి



ప్రజాపక్షం/తొర్రూరు : తెలంగాణ ప్రభుత్వం బిఎడ్, డిఎడ్ నిరుద్యోగులకు నిర్వహించే టెట్ అర్హత ఫీజును వెంటనే తగ్గించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాద్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు పవన్ కుమార్ కోరారు. శనివారం మహబాద జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఎడ్, డిఎడ్ పూర్తి చేసిన నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం టెట్ అర్హత ఫీజును రూ. 1000 చేయడం సరైందికాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కేవలం పేపర్ 1 మరియు పేపర్ 2 రెండు కలిపి రూ. 600 ఉండేదని, ప్రస్తుతం ఒక పేపర్‌కు రూ. 1000 చొప్పున పెంచడం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. ప్రభుత్వం టెట్ నిర్వహించి నట్లు లేదని, ప్రభుత్వం ఆధాయాన్ని సమకూర్చుకోవడానికి నిర్వహిస్తున్నది అన్నట్లుగా ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం ఆలోచించి టెట్ అర్హత ఫీజును తగ్గించాలని కోరారు. ఈసమావేశంలో సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షులు మంద గణేష్, తొర్రూరు మండల అధ్యక్షులు రాయిశెట్టి రాజశేఖర్, గూడెల్లి మధు, తండా సురేష్, ఉపేందర్, సతీష్, యాకన్న, వేణు, నరేష్, పాల్గొన్నారు.

## చట్టం దృష్టిలో ప్రతీ పౌరుడు సమానమే



ప్రజాపక్షం/కేసముద్రం : ప్రస్తుత సమాజంలో చట్టం దృష్టిలో అందరూ సమానమే అని కేసముద్రం ఘటనలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని ఇలాంటి కఠిన మైన నిర్ణయాలు అమలుచేయడం వల్ల పోలీస్ శాఖ పై సామాన్య ప్రజలకు భరోసా కల్పించే పరిణామం అని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమాజంలో ప్రతీ ఒక్కర్రూ గౌరవప్రదమైన జీవనం గడపడానికి మరియు భావవ్యక్తీకరణ హక్కులను కల్పించిందని వాటిని కాలరాసే హక్కు ఎంతటివారికయినా లేదు అని అన్నారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా పరిధిలో గల పోలీస్ స్టేషన్ల లో విధులు నిర్వహిస్తున్న అధికార యంత్రాంగాన్ని కూడా ప్రక్షాళన చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. గతంలో జిల్లాలో అన్యాయం జరిగిన సామాన్య ప్రజల పక్షాన విచారణ లు చేయకుండా రాజకీయనాయకుల కు వత్తాసు పలుకుతూ ధనదాహంతో అమాయక ప్రజలపై అన్యాయంగా కేసులు పెట్టి జైలుపాలు చేసిన సంఘటనలు ఎక్కువగానే ఉన్నాయని ఇలాంటి ఘటనలపై జిల్లా ఎస్పీ దృష్టిసారించాలని కోరుతూ అవినీతి పోలీసులపై చట్టానికి లోబడి చర్యలు తీసుకున్న జిల్లా పోలీసు అధికారులకు.పాత్రికేయ బృందాలకు జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం టెట్ పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలి



ప్రజాపక్షం/కేసముద్రం: కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి మంద ప్రవీణ్ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ నిరుద్యోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయకుండానే పోటీ పరీక్ష నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన నేటి ప్రభుత్వం ఇప్పుడు భారీగా ఫీజు పెంచి నిరుద్యోగులను మోసం చేయడమే కదా టెట్ ప్రారంభమైనప్పటి నుంచి ఈ స్థాయిలో ఫీజులు వసూలు చేయడం ఇదే తొలిసారి టెట్ ప్రారంభంలో రూ.200 మాత్రమే వసూలు చేశారు. ఆ తర్వాత రూ.300 కు పెరిగింది. గత ప్రభుత్వ నిర్వహించిన టెట్ కు రూ.400 వసూలు చేస్తే ఇప్పుడున్న ప్రభుత్వం ఏకంగా రెండున్నర రేట్లు పెంచడంతో నిరుద్యోగులు నిరాశ వ్యక్తం చేస్తున్నారని ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే పరీక్ష ఫీజులు ఉండవని చెప్పి ఇప్పుడేమో అత్యధికంగా ఒక పేపర్ కు రూ.వెయ్యి రూపాయలు వసూలు చేయడం దారుణం,అని దాదాపుగా రాష్ట్రంలో 4 లక్షల మంది నిరుద్యోగుల అభ్యర్థులను మోసం చేయడమే కదా, తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులు అందరూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే ఉండటం వలన 1000 రూపాయల పరీక్ష ఫీజు కట్టలేని స్థితిలో లక్షల మంది ఉన్నారు. ప్రభుత్వం మాత్రం తమ ఆదాయాన్ని సమకూర్చుకోవడం కోసం నిరుద్యోగుల నుండి వేల రూపాయలు వసూలు చేయడం సరైన ఆలోచన కాదు నిరుద్యోగులందరూ మార్పు కోరుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తే, కానీ ప్రభుత్వ మాత్రం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందిస్తూ టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలని అన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేత



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శనివారం రోజున కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కు లను పంపిణీ చేయడం. ఈ సందర్భంగా తహసిల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా మొత్తం 31 కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ఎన్నికల కోడ్ ఉన్నందున పై అధికారుల నిర్ణయం మేరకు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపించడం జరిగిందని అన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని పై అధికారుల సూచనల మేరకే చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్వేత ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిజాంపేట పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన తూప్రాన్ డిఎస్పీ



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండలం కేంద్రంగా స్థానిక పోలీస్ స్టేషన్ను శనివారం రోజున తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి ఆకస్మికతనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూప్రాన్ డిఎస్పీగా బాధ్యతలు తీసుకున్న తొలిసారిగా నిజాంపేట పోలీస్ స్టేషన్కు రావడం జరిగిందని పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించామని గ్రామాలలో సీసీ కెమెరాలు ద్వారా దొంగతనాలు అరాచకాలు అరికట్టవచ్చని ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రయాణికులు గాని అత్యవసరమని 50 వేల పైబడి ఎక్కువ డబ్బులు తీసుకెళ్తే ఆధార సైతం గా ఉండాలని లేకపోతే వాటిని స్వాధీనం చేసుకొని ఎన్నికల అనంతరం సంబంధిత ధ్రువపత్రాలు సమర్పించినట్లయితే తిరిగి ఇచ్చేందుకు అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామయంపేట సిఐ వెంకటేష్, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీతాలు రావడం లేదని జిపి కార్మికుల నిరసన



ప్రజాపక్షం/నిజాంపేట: తమకు నాలుగు నెలలుగా జీతాలు రావడం లేదని ఆరోపిస్తు శనివారం నిజాంపేట గ్రామ పంచాయితీ ఎదుట జిపి సఫాయి కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దున ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మురికి పని చేస్తూ, బతుకు వెళ్లదీస్తున్నామని తెలిపారు. ఎర్రటి ఎండలో పని చేస్తున్న గ్రామ పంచాయితీ జీతాలు చెల్లించడం లేదని వారు ఆరోపించారు. ఎవరు కూడా ఒక్క పైసా నమ్మడం లేదని గ్రామ పంచాయితీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిపి కార్మికులు ఇంద్ర, లక్ష్మీ, రవి, మైసయ్య, నాగవ్వ, నర్సవ్వ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఆటో రెండు బైకులు ఢీ కొని ఇద్దరికి గాయాలు



ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్: జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని మహాలక్ష్మి థియేటర్ వద్ద ఆటో, రెండు బైకులు ఢీకొని రెండు వేరువేరు బైకుల పైన ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఒకరు శివునిపల్లి గ్రామానికి చెందిన చిన్న ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తికి తలకు బలమైన గాయాలయ్యి ఎడమకాలు విరిగింది. మరొకరు పాముకూరు గ్రామానికి చెందిన బొమ్మినేని రవీందర్ రెడ్డి అనే యువకునికి తలకు గాయాలయ్యాయి. వీరిద్దరిని స్టేషన్ ఘనపూర్ అంబులెన్స్ 108 ద్వారా ఈఎంటి హరికృష్ణ, పైలెట్ శ్రీనివాస్, ప్రథమ చికిత్స అందిస్తూ వరంగల్ ఎంజిఎం లో చేర్పించడం జరిగింది. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## జాతర పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** ములుగు జిల్లా కేంద్రంలో దేవుని గుట్ట కొత్తూరు శ్రీ లక్ష్మి నరసింహస్వామి జాతర పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సూర్యతో కలిసి పాల్గొన్న ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నేపాల్‌రావు, ములుగు మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, దేవస్థానం కమిటీ సభ్యులు వెంకటస్వామి, అక్కల పోషయ్య, గుండెబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకలు



**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట పట్టణంలోని అక్షరద స్కూల్‌లో నిర్వహించి హోలీ వేడుకల్లో పిల్లలు పాల్గొని ఒకరిపైఒకరు రంగులు జల్లుకున్నారు. చిన్నారులు సంతోషంతో రంగులు జల్లుకుంటు కేరింతలు కొట్టారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో దగ్ధమైన గుడిసె



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని మున్సిపాలిటి పరిధిలో 813 సర్వేనెంబర్‌లో ఎంఎస్‌పి సోషలిస్టు పార్టీ, డిబిడిపిఎస్ ఆధ్వర్యంలో దళిత బలహీన వర్గాల ప్రజాస్వామ్య పోరాట సమితి ప్రజాదండోర ఆధ్వర్యంలో 2021లో గుడిసెలు వేసుకోని జీవిస్తున్నారు. ఈనెల 22 రాత్రి గుడిసెలకు గుర్తు తెలియని వ్యక్తి నిప్పటించడంతో మంటల చెలరేగడంతో వెంటనే స్థానికులు గమనించి ఆ మంటలను అదుపు చేసేందుకు నీళ్లు చల్లార్చలోగా గుడిసె పూర్తిగా దగ్ధమైంది. వెంటనే 100కు ఫోన్ చేయడం పోలీసులు వచ్చి ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సంఘం నాయకులు కళ్లెపల్లి ప్రణయ్‌దీప్, అందె రవి, తడుగుల విజయ్, జలగం రమేష్ తెలిపారు.

## పౌష్టికా ఆహారం తీసుకోవాలి



**ప్రజాపక్షం/కురవి :** గర్భిణీలు,బాలింతలు పౌష్టిక ఆహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని అంగన్వాడి టీచ్చర్లు భూక్య సరోజన,విజయ లక్ష్మి లు అన్నారు.శనివారం మండలంలోని తట్టుపల్లి గ్రామంలో అంగన్‌వాడి సెంటర్‌లో అన్న ప్రసన్న,అక్షరాభ్యాసం (పోషణ పక్వాడ) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధన్యాలు,పాలు,గుడ్లు,పండ్లు,ఆకుకూరలు వంటి పౌష్టిక ఆహారాన్ని తీసుకున్నప్పుడే పుట్టబోయె పిల్లలు ఆరోగ్యగంగా బలంగా జన్మిస్తారని గర్భిణీ మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి షఫీ,ఎయన్‌యం ఉమ,డ్వాక్రా సిఎ హైమావతి,ఆశ వర్కర్లు సంకూరి ఉపేంద్ర, మందుల యాకమ్మ,సంధ్య,షావేర తదితరులు పాల్గోన్నారు.

## కౌన్సిలర్ సమ్మయ్యకు పరామర్శ



**ప్రజాపక్షం/భూపాలపల్లిటౌన్:** ఇటీవలే గుండే సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదారాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన భూపాల పల్లి మున్సిపాలిటీలో 10వ వార్డు కౌన్సిలర్ బద్ధి సమ్మయ్యను శనివారం భూపాల పల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి కౌన్సిలర్ బద్ధీ సమ్మయ్య ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోని, ఆరోగ్యంపై మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మల్లేష్ యాదవ్, ప్రదీప్, కౌన్సిలర్ బద్ధి సమ్మయ్య కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# పిల్లలకు ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం అందించాలి




**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యవంతమైన పౌష్టికాహారాన్ని అందించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి అన్నారు. శనివారం ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో పోషణ పక్వాడ ముగింపు ఉత్సవాలను ఐసిడిఎస్ అధికారి స్వర్ణలత లెనిన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. ఈ సంవత్సరం పోషణ అభియాన్‌లో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమం మార్చి 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని దీనిలో భాగంగా చిరుధాన్యాలు, గుడ్లు, ఆకుకూరల వలన కలిగే లాభాలను స్థానిక అంగన్‌వాడీ టీచర్స్ ద్వారా అందరికి వివరించామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పోషణ ఆహారం లోపం ఉండకుండా చూడడం కోసం పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి పౌష్టికాహారంపై జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 640 అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పౌష్టికాహారంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతంతో పాటు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ శ్రీనివాస్‌కుమార్, జిల్లా వైద్యాధికారి ఆలెం అప్పయ్య, ఎస్‌సి డెవలప్‌మెంట్ అధికారి తుల రవి, జిల్లా మైనారిటీ అధికారి ప్రేమలత, ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

# నూతన ఏపిపి సుభాష్ రాథోడ్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/జహీరాబాద్:** న్యాయశాఖ విభాగంలో సూర్యాపేట కోర్టులో జహీరాబాద్ నివాసి అయిన సుభాష్ రాథోడ్ ఏపిపిగా విధులు నిర్వహిస్తూ గత వారం క్రితం స్థానిక జహీరాబాద్ కోర్టులో ఏపీపిగా నియమకమైన విషయం తెలిసిందే. శనివారం సంగరెడ్డి జిల్లా ఏఐబిఎస్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు గొట్టిగర్ పల్లి భూమన్న వ్యక్తిగత కార్యాలయంలో స్థానిక కోర్టులో నూతన ప్రభుత్వ ఏపిపిగా నియమకమైన సుభాష్ రాథోడ్ ని పూలమాల శాలువకప్పి శ్రీనివాస్ నాయక్, భూమన్న మిఠాయి తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు పవార్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ స్థానిక గిరిజన ముద్దుబిడ్డ జహీరాబాద్ కోర్టులో ఏపిపిగా నియామకం అవ్వడం మన జహీరాబాద్ ప్రాంత గిరిజనులకు గర్వకారణం అని, ప్రజలకు సమయానికి అందుబాటులో ఉండి సేవలు అందిస్తే చిరకాలం గుర్తుంచుకొంటరని, ఇంత తక్కువ వయస్సులో ఇంత పెద్ద హోదా రావడం మన ప్రాంతానికే గర్వకారణం, రాబోయే రోజుల్లో మంచిగా సేవలు అందించి సమర్ధవంతంగా బాధ్యతను చేపడుతూ హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయవాదిగా సేవలు అందించాలని శ్రీనివాస్ నాయక్ బృందం ఆకాంక్షించింది. స్థానిక కోర్టులో ప్రభుత్వ ఏపిపిగా పని చేస్తున్న శ్రీపాల్ రెడ్డి సూర్యాపేట కోర్టు ఏపిపిగా బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో మాజీ సీనియర్ కౌన్సిలర్ మోతీరం రాథోడ్, సీనియర్ నాయకులు గొట్టిగర్ పల్లి భూమన్న, శ్రీనివాస్ నాయక్, వాసు నాయక్, రఘునాథ్ రాథోడ్, మాజి ఆర్మీ అధికారి రాంసింగ్ హోతి కె, ఉపాధ్యాయులు జాషువా స్టడీ సర్కిల్ అధ్యక్షుడు దన్నూర్ శ్రీనివాస్, గొట్టిగర్ పల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు నర్సింలు ముదిరాజ్, గ్రామ ఐకేపీ సిఏ పండరీ, సీనియర్ నాయకులు, చెరువు చైర్మన్ ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్, రాజగురు, సుఖదేశ్‌ల ఆశయ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకోవాలి




**ప్రజాపక్షం/నర్సంపేట :** భగ్‌సింగ్, రాజగురు, సుఖదేశ్‌ల ఆశయ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళబూ సమైక్య (ఏఐఎఫ్‌డిడబ్ల్యూ) రాష్ట్ర సహయ కార్యదర్శి వంగల రాగసుధ, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్‌లు అన్నారు. నర్సంపేట పట్టణంలోని మార్క్స్ కాలనీలో భగత్‌సింగ్, రాజ్ గురు సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాడు బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా పోరాడి దేశ స్వాతంత్ర కోసం సమానత్వం కోసం అతిపిన్న వయస్సులో ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖదేవ్‌ల ఆశయ స్ఫూర్తితో నేడు మతోన్మాద దం, ఫాసిజం విధానాలతో పాలిస్తున్న బిజెపి పాలన నుండి దేశాన్ని రక్షించాలని వారు పిలుపునిచ్చారు. దేశం కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న స్వాతంత్ర ఫలాలను ఆ తర్వాత రూపొందించుకున్న రాజ్యాంగాన్ని నేటి బిజెపి మనువాద పాలన చరిత్ర లేకుండా చేస్తుందని అన్నారు. ప్రస్తుతం దోడిపి పెట్టుబడిదారి , ఆర్థిక విధానాలతో దేశ ప్రజల స్థితిగతులను మారుస్తున్నారన్నారు. మతం పేరుతో మనువాద పాలనకు ప్రాధాన్యతస్తూ బిజెపి ప్రభుత్వం ప్రజలను విడదీస్తుందని ఆరోపించారు. ఈకార్యక్రమంలో నాయకులు జన్ను జమున, గనిపాక బిందు, గోనెల అనిత, గుజ్జుల ప్రియాంక, వెన్నెల, అరుణ, పద్మ, మైరున, చాంద్బి, జయ, కోమల, పిట్టల పద్మ, కోమల పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీకి ఎంపికైన తెలంగాణ గురుకుల విద్యార్థిని

**ప్రజాపక్షం/నెక్కొండః** స్థానిక తెలంగాణ గురుకుల విద్యార్థిని పలకల మణిచందన 9వ తరగతి జాతీయ స్థాయి బేస్‌బాల్ కాంపిటీషన్‌కు ఎంపిక కాబడి పలువురి ప్రశంసలు పొందింది. ఈ నెల 23 నుండి 26, మార్చి 2024 వరకు పంజాబ్ రాష్ట్రంలో జరుగుతున్న బేస్ బాల్ పోటీలో పాల్గొననుంది. మనిచందన ఈ సంవత్సరం జిల్లా స్థాయి, రీజినల్ స్థాయి, రాష్ట్ర స్థాయి, పోటీలో మంచి ప్రతిభను కనబరిచి మెమోంటోలు, సర్టిఫికెట్లు, అవార్డులు పొందింది. ఈ అమ్మాయి విజయం వెనుక పిఈటి కమలకుమారి ట్రైనింగ్ ప్రశంసనీయమైందని ప్రిన్సిపాల్ చింత రవీందర్ పేర్కొన్నారు. ఈ మనిచందన విజయం పట్ల హౌస్ మాస్టర్ రజిత పలువురు ఉపాధ్యాయులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తోటి విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయంతో గల్లీ నుండి ఢిల్లీ వరకు మా గురుకుల పాఠశాల విద్యార్థి చేరుకోవడం అభినందనీయమని, చదువుతో పాటు ఆటలు, పాటలలో మా విద్యార్థులు మంచి ప్రతిభ కలిగి ఉండడం హర్షనీయమని ప్రిన్సిపాల్ చింత రవీందర్ హర్షం వ్యక్తం చేశారు.



# భగత్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లిప్రతినిధి:** స్వతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ వర్ధంతి, జయంతి లను ఈ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నెరెళ్ల జోసెఫ్ అన్నారు. శని వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జయశంకర్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్య మంలో బ్రిటిష్ వారిని ఎదిరించి వేరమరణం పొందిన గొప్ప దేశ బక్తుడని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే భగత్ సింగ్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం భగత్ సింగ్ విగ్రహాన్ని ట్యాంక్ బండి పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయి మెంట్ గ్యారంటీ యాక్ట్ (బిఎన్ఈజీఏ) ఏర్పాటు చేయాలని వివరించారు.భగత్ సింగ్ జీవిత ఆశయాలనునేటి తరాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను భగత్ సింగ్ స్ఫూర్తితో పోరా డుతామని నూతన విద్యా విధానం 2020ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆరబోయిన వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సముద్రాల శ్యామ్, క్రాంతి, బల్లెం రాజకుమార్, గోలి లావణ్య, ఐతవత్తుల చందన, శ్రావణి తది తరులు పాల్గొన్నారు.




## బిజెపి కూటమిని ఓడించాలి



**ప్రజాపక్షం/ వరంగల్ :** బ్రహ్మణీయ హిందుత్వ, ఫాసిజానికి వ్యతి రేకంగా పోరాడాలని, బిజెపి మోడీ ప్రభుత్వ కూటమిని ఈ ఎన్ని కల్లో ఓడించాలని ఐఎఫ్‌టియూ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ తెలి పారు. భారత స్వతంత్ర సంగ్రామ పోరాట యువకిశోరాలు కామ్రేడ్ భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖదేవ్‌ల 93వ వర్ధంతి వేడుక లను ఖిలా వరంగల్ లోని పడమర కోట చమన్ సెంటర్ అమరవీ రుల స్థూపం వద్ద ఏఐకెఎంఎస్ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నాయకులు బండి కోటేశ్వరరావు, ఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, గద్దర్ ఆలోచన వేదిక నాయ కులు సుద్దాల నాగరాజు, నలిగంటి విజయపాల్, ఐత ప్రవీణ్, సంజీవ, రాజేందర్, హరిబాబు, పాణి, కృష్ణ, అక్బర్, పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :-** నేటి యువత భగత్ సింగ్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అన్నారు. శనివారం ఎన్ ఎస్‌యుఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర చిరస్మర ణీయం అని కొనియాడారు. వారి యొక్క సిద్ధాంతాల కోసం ఆశ యాల కోసం నిరంతరం యువకులు వారి పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మట్టే వాడ సురేశ్, అఖిల్, తిలక్ చారి, అజయ్, రాజు, ప్రేమ్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దొంతి మహి గ్రానైట్ కంపెనీ వద్ద ప్రమాదం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మం డలంలోని దొంతి గ్రామ శివా రులోని మహి గ్రానైట్ కంపెనీ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కంపెనీకి చెందిన కార్మికుడు దుర్మరణం చెందడం జరిగినది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహి గ్రానైట్ కంపెనీలో విధులు ముగించుకొని వెళ్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అమిత్ కుమార్ సింగ్ (32) ను ఎదురుగా వచ్చిన వాహనం డీ కొనడంతో బలమైన గాయాలపాలైన అమిత్ కుమార్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

## ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి దేశాన్ని కాపాడండి



**ప్రజాపక్షం/ వరంగల్ :** మనువాద బిజెపి మోడీ పాల నకు చరమగీతం పాడి దేశ ప్రజాస్వామ్యమాన్ని పరిర క్షించాలని ఎంసిపిఐ(యూ) వరంగల్, హన్మకొండ జిల్లాల కార్యదర్శులు పెద్దారపు రమేష్, ఎన్‌రెడ్డి హంసారెడ్డిలు అన్నారు. ఎంసిపిఐ(యూ) ఆధ్వర్యంలో సేవ్ డేమోక్రసీ సేవ్ ఇండియా డిఫిట్ మోడీ అనే అంశంపై శనివారం స్థానిక ఓంకర్ భవన్‌లో కామ్రేడ్ సుంచ జగదీశ్వర్ అధ్యక్షతన సమావేశం నిర్వహిం చారు. విప్లవ వీరులు ఆదర్శ యోధులు భగత్‌సింగ్, రాజ్ గురు సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతో న్మాద ప్రమాద ఘంటికలు మ్రోగుతున్నట్లు కనిపిస్తుం దని, సగటు మనిషి కనీస అవసరాలు తీర్చే ప్రయత్నం చేయకుండా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచిందని, మరోవైపు పెట్టుబడి దారులకు దేశ సంప దను అప్పన్నంగా కట్టబెడుతూ ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే రైతులు, కూలీలు, కార్మికుల హక్కు లను తాకట్టు పెట్టారని, పోరాడే వారిని అణిచివేస్తున్నా రన్నారు. దేశ పౌరుల ప్రాథమిక హక్కులను, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంను హరించే విధంగా మతో న్మాద విధానాలకు పాల్పడుతూ ఇలాంటి పరిస్థితుల్లో బిజెపి మోడీ పాలనకు వ్యతిరేకంగా ఓటు హక్కును విని యోగించుకునేలా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కమిటి సభ్యులు కర్ర రాజీరెడ్డి, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, ఐతం నగేష్, రాజు, కొము రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి



**ప్రజాపక్షం/కురవి:** భగత్ సింగ్ స్ఫూర్తితో మతో న్మాదం,అవినీతి,అక్రమాలపై యువత ఉద్యమించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలు పునిచ్చారు.శనివారం మండల కేంద్రంలోని సిపిఐ నియోజకవర్గ కార్యాలయంలో భగత్ సింగ్ 93వ వర్ధం తిని పురస్కరించుకుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వేచ్ఛా,స్వాతంత్ర్యం కోసం విరోచిత పోరాటం చేశార న్నారు.దోపిడి రహిత నవ సమాజ నిర్మాణ ఆశయ సాధన కోసం భగత్ సింగ్ నిస్వార్ధ త్యాగ నీరతి నేటి యువతకు ప్రేరణ కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,తురక రమేష్,దూది కట్ల సారయ్య,నిలుగోండ నాగేశ్వరరావు,బోల్లం అనీల్,విజయ్,వీరన్న తదితరులు పాల్గోన్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి



**ప్రజాపక్షం/దామెర:** హన్మకొండ జిల్లా దామెర మండలం ఒగులాపూర్ గ్రామం లోని భూపోరాట కమిటీ ఆద్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి సీపీఐ జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి తదితరులు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొట్టెపాక రవితో పాటు సీపీఐ మండల కార్యదర్శి అంబి సాంబయ్య, జిల్లా సమితి సభ్యులు కండె నర్సయ్య, సహాయ కార్యదర్శి దండు భాస్కర్, కోశాధికారి గొలు సుల దేవేందర్, మండల నాయకులు నాగవెల్లి ఐలయ్య, గందం గట్టయ్య, అమ్మ సాంబయ్య, గంధం శోభక్క, దేవక్క, డి.సుమన్, ఈరన్న,సుకన్న,మమత, కొము రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లను చదివిద్దాం.. ఆడపిల్లను బతికిద్దాం..

**ప్రజాపక్షం/రామాయంపేట:** ఆడపిల్లలను చది విద్దాం. ఆడపిల్లలను బతికిద్దాం అని డిడబ్ల్యూవో బ్రహ్మాజి అన్నారు. రామాయంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిదిలో పోషణ పక్షం కార్యక్రమాన్ని శనివారం పట్ట ణంలోని వినాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. సమాజంలో జరుగుతున్న బ్రూణ హత్యల నివారణకు ప్రతి ఒక్కరు పూనుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓటింగ్ శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్ర మంలో సిడిపివో స్వరూప, తహశీల్దార్ రజినికుమా రితో పాటు జిల్లా అధికారులు, ప్రాజెక్ట్ పరిదిలోని అంగనవాడి టీచర్లు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/కొముురవెల్లిః** కొమురవెల్లి మండల బిజెపి పార్టీ కార్యాలయంలో నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించడం జరిగింది.శనివారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశా నికి ముఖ్యఅతిథిగా జనగామ అసెంబ్లీ కో కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్ని కల్లో భాగంగా భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.అనంతరం నూతన మండల అధ్య క్షుడు బూర్గోజు నాగరాజు, మండల ఉపాధ్యక్షు లుగా బ్రాహ్మణపల్లి బాబు, ఈగ కనకయ్య, జన గామ తిరుపతి, కార్యదర్శులుగా అక్కెనపల్లి సంప త్‌రెడ్డి రామ్ రెడ్డి, తలారి నాగరాజు తదితరులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మల్లేశం, దండ్యాల బిక్షపతి, శ్రీనివాస్, ఎక్కల దేవి, కరుణా కర్, శివారెడ్డి, సనాది కరుణాకర్ , నరసింహులు, కనకయ్య, శ్రీను, ముకుందా రెడ్డి, హరికృష్ణ, రాజు, శరమందారెడ్డి, నరేందర్, శరత్ బాబు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఆశీర్వదించండి..



**ప్రజాపక్షం/రామాయంపేట:** గత అసెంబ్లీ ఎన్ని కల్లో కాంగ్రేస్ పార్టీ అలవికాని హామీలు ఇచ్చి ప్రజ లను మోసగించిందని మెదక్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం రామా యంపేట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రేస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు వాటి ప్రస్తావనే తేవడంలేదన్నారు. ప్రజలు తమకు ప్రతిపక్షంలో ఉండాలని తీర్పు చెప్పినందున ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని అన్నారు. మెదక్ జిల్లాకు తాను సుపరిచితుడిని అని పార్టీ తనపై నమ్మకం ఉంచి అభ్యర్థిగా ప్రకటిం చినందుకు దన్యవాదాలు తెలిపారు. ఈసమావే శంలో బిఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ పల్లె జితెందర్‌గౌడ్, కౌన్సి లర్ గజవాడ నాగరాజు, నాయకులు అందె కొండ ల్‌రెడ్డి, చంద్రపు కొండల్‌రెడ్డి, బాజ చంద్రం, హైమద్, చింతల యాదగిరి, మర్కు దత్తు, కన్నా పురం క్రిష్ణాగౌడ్‌తో పాటు పాల్గొన్నారు.

## సీసీ, బీటి రోడ్‌ల మంజూరుకు కృషి చేస్తా



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరునాగారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘుని కలిసిన రాయబంధం గ్రామస్థులు తమ గ్రామానికి సీసీ, బీటి రోడ్ లు మంజూరు చేయాలనీ విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ, రాయబంధం గ్రామం అభివృద్ధి కి వెనుకబడినది ఇచ్చిన హామీల ప్రకారం తప్పకుండ సీసీ రోడ్, బీట్ రోడ్ లు మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ద్రుష్టికి తీసుకెళ్లి తప్పకుండ మంజూరు చేయించి వర్ష కాలం గ్రామస్థులకు గ్రామంలో ఉన్న రహదారుల ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంజూరు చేయించి అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, జోగయ్య, రాయబంధం గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి శ్రీనివాస్ నాయక్ రాజీనామా



**ప్రజాపక్షం/మల్హర్:** జయశంకర్ భూపాల పల్లి జిల్లా మల్హర్ బిజెపి మండల ప్రదాన కార్యదర్శిగా కొనసాగుతున్న మండలంలోని అన్సాన్ పల్లి గ్రామానికి చెందిన లావుడ్యా శ్రీనివాస్ నాయక్ బిజెపి మండల ప్రదాన కార్యదర్శి పదవితో పాటు, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. శనివారం తన రాజీనామా పత్రాన్ని మండల అధ్యక్షుడు ముడితనపల్లి ప్రభాకర్ కి అందజేసినట్లు వారు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల నుండి బిజెపి పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకుల తీరు నచ్చక పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే వెల్లడించనున్నట్లు తెలిపారు. కాగా మరికొందరు మండల ముఖ్య నాయకులు కూడా మంథని నియోజకవర్గ స్థాయి నాయకుల తీరుతో అసంతృప్తితో రగులుతూ పార్టీని వీడనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**ప్రజాపక్షం/టేకుమట్ల :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను శనివారం పట్టుకున్నారుమండలం రామకృష్ణపూర్ (వి) వెలిశాల గ్రామాల మధ్య పోలిసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు రామకృష్టపూర్ (వి) గ్రామంలో గ్రామపంచాయితి దగ్గర రెండు ఇసుక ట్రాక్లర్లు పట్టుకోని ట్రాక్టర్ యాజమాని నలివెల నాగరాజు,డ్రైవర్ చెక్క వెంకటేష్ ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.ఇసుక అక్రమ రవాణ చేస్తే కఠిన చర్యలు తప్పవని పీడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి గెలిపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటేశ్వర్‌లు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు దుంపల సంపత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం బూత్ కమిటీలను బలోపేతం చేస్తు గ్రామాల్లో ఉన్నటువంటి కార్యకర్తలను, నాయకులను సమాయత్వం చేయాలన్నారు. అన్ని గ్రామాలలో బిజెపిని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల శాఖ మాజీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, నాయకులు మారం రవి, అమరేందర్ రాజు, సైదులు, ముక్కద్దం, తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత అవినీతిపై ఉద్యమించాలి..



**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** విప్లవ వీర కిశోరం,భారత స్వాతంత్ర సమర యోధుడు షాహిద్ భగత్‌సింగ్ పోరాట పటిమ స్ఫూర్తిగా తీసుకొని నేటి బిద్యార్థి,యువకులు పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలపై ఉద్యమించాలని సిపిఐ సిద్దిపేట కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతిని పురస్కరించుకొని ఎఐఎస్ఎఫ్,ఎఐవైఎఫ్ నాయకులతో కలిసి భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంద పవన్ మాట్లుడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా,దేశ స్వాతంత్ర్యం కోసం అతిపిన్న వయస్సులో అలుపెరుగని పోరాటం చేసి ఉరికంబాంన్ని సైతం నవ్వుతూ ముద్దాడి ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరుడని అన్నారు. భగత్‌సింగ్ ఈ దేశంలో కుల,మత,పేద,ధనిక తారతమ్యాలు లేకుండా బతకాలంటే సోషలిజమే మార్గమని చెప్పారని అన్నారు. బిజెపి,మోడి నిజమైన దేశ భక్తులైతే భగత్‌సింగ్‌కు భారతరత్న ఎందుకు ప్రకటించలేదో చెప్పాలని,కేంద్ర ప్రభుత్వం భగత్‌సింగ్ జయంతి,వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని,ఆయనకుయ భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మ ణ్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు, జనార్దన్, నరేశ్, సుధాకర్, నవీన్, అనిరుద్, రంజిత్, శ్రావణ్ ,మమత, స్వప్న తదితరులు పాల్గోన్నారు.

## ఇందిర నాయకత్వంలో పని చేస్తాం



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ :** వరంగల్ ఎంపీ టిక్కెట్ ఎవరికి ఇచ్చిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర నాయకత్వంలో పని చేసి అభ్యర్దిని గెలిపించుకుంటామని స్టేషన్ ఘనపూర్ మండల వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి అన్నారు. ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సుధీర్ రెడ్డిని శనివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో అనుయాయులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పెద్ద సంఖ్యలో ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయని తెలిపారు. పార్టీలోకి ఎవరు వచ్చిన చేర్చుకుని కొత్త పాత తేడా లేకుండా అందరు కలిసి కట్టుగా ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే బాధ్యత అందరిపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. అనంతరం తాటికొండ, జిట్టేగూడెం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అలాగే సుధీర్ రెడ్డి అభిమానులు వైస్ ఎంపిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు, బర్మా రాజు, ఎడమ రమేష్, బలిజె రాజు,పాలకుర్తి నాగరాజు, బొల్లం నాగరాజు, తిరుమలేష్, మోసిన్ అలీ, మేకల రవి, అనిల్, నూనవత్ రవీందర్ నాయక్, బానోతు బాగ్యనాయక్, దేవా నాయక్, కాంగ్రెస్ పార్టీ జిత్తగుడం గ్రామ అధ్యక్షుడు నునవతు రవీందర్, గ్రామ కార్యక్తలు భానోత్ భాగ్య, భనోత్ దేవ, భూక్యా చాజ్యా, వంకొడోత్ ప్రవీణ్ , నునావత్ వినోద్, వి.రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

## కల్యాణం... కమణీయం...



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్:** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేందర్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయంలో నిర్వహిస్తు బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ తిరుమల నాథ స్వామి కల్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు రామానుజచార్యులు, శ్రీధరచార్యులు, నరేష్ ల వేదమంత్రాల నడుమ స్వామి వారి కల్యాణం కమణీయంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణ ఘట్టాన్ని కన్నులారా వీక్షించారు. అనంతరం మహన్నదాన కార్యక్రమం జరిపారు. సాయంత్రం స్వామి వారి ఊరేగింపు పుర వీధులలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గన్నునర్సింహులు, ఆలయ వైస్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య, కలకోట రంగాచార్యులు, కలకోట శేషా చార్యులు, కుంభం నరేందర్, తెల్లాకుల రామకృష్ణ, గోలి శ్రీనివాస్, పాలకుర్తి సోమశేఖర్, కుంభం గణేష్ లావణ్య దంపతులు,భక్తులు పాల్గొన్నారు.



## ప్రజా గ్రంథాలయానికి పుస్తకాల వితరణ



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు ప్రజా గ్రంథాలయం యువత ఉద్యోగ సాధనలో తోడ్పాటునందిస్తుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునేందుకు ప్రజా గ్రంథాలయం అడ్డాగా చేసుకుని పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు. విద్యార్థులు, నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్న దాతలు పుస్తకాలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. శనివారం ములుకనూరు సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మ ణ్ నాయక్ దంపతులు పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు గ్రంథాలయ కమిటీకి అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, విద్యార్థులు వారికి జ్ఞాపికను అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు దేగల సారయ్య, డా. ఎదులపురం తిరుపతి, వీరేశం, మాజీ సర్పంచు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** ఏటూర్ నాగారం మండలంలోని రొయ్యూరు గ్రామానికి చెందిన మోతే మహేష్ 24 సంవత్సరాలు కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కృష్ణ ప్రసాద్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని రోజుల క్రితం తాడ్వాయి మండలం కాలవపల్లికి చెందిన అమ్మాయితో పెళ్లి జరిపించడానికి పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకుని పూలు పండ్లు పెట్టుకుందామని అనుకున్నారు. అమ్మాయి తండ్రి తన వద్ద ఇప్పుడు డబ్బులు లేవని సంవత్సరం తర్వాత పెళ్లి పెట్టుకుందామని చెప్పడంతో తనకిక పెళ్లి జరగదేమోనని బాధపడుతూ వారి మిర్చి తోట వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి మృతి చెందడం జరిగింది.

## ధరణిలో ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** ధరణిలో ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, తహశీల్దార్ వినయలతకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం కార్యాలయానికి వచ్చే ప్రజలు, రైతులకు ఇబ్బందులు కల్గకుండా, కార్యాలయంలోని పనులను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలందర్‌రెడ్డి, ఎంపీవో మల్లిఖార్జున్, పాల్గొన్నారు.

## బిజేపి పట్టణ అద్యక్షుడిగా బానుచందర్

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట పట్టణ బిజేపి అద్యక్షులుగా దమ్మన్నగారి బానుచందర్‌ను నియమిస్తూ జిల్లా అద్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బానుచందర్‌కు నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా నూతన అద్యక్షులు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో వెల్మల సిద్దరాములు, శంకర్‌గౌడ్, ఎల్లాగౌడ్, దయానందరెడ్డి, చింతల శేఖర్, ముత్తయ్య, శ్రీనివాస్‌గౌడ్, సతీష్, నరేందర్‌తో పాటు ఉన్నారు.

# టికెట్ ఈటలకు ఎంతకు అమ్మారో చెప్పాలి

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** లోకసభ ఎంపి అభ్యర్థిగా పోటీ చేయాలంటే జిల్లాకు చెందిన వ్యక్తి ఉండలనే నిబంధన లేదు..ఆవిషయం వకీల్‌సాబ్ రఘునందన్‌రావుకు తెలియంది కాదని.. వేరే జిల్లాకు చెందిన వ్యక్తికి టికిట్ కెటాయిస్తే టికెట్లు అమ్ముకున్నాట్లయితే కరీంనగర్‌కు చెందిన ఈటేల రాజేందర్‌కు మల్కాజిగిరి టికెట్ ఎంతకు అమ్ముకున్నారో రఘునందన్‌రావు ప్రజలకు చెప్పాలని టిఆర్‌ఎస్ రాష్ట్ర నేత పాల సాయిరాం ప్రశ్నించారు. శనివారం సిద్దిపేట బిఆర్‌ఎస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ రఘునందన్‌రావుకు ఓటమి భయం పెట్టుకుందన్నారు. సమర్థుడైన అభ్యరిథ ఎదురుగా ఉండటంతో పిచ్చికూతలు కూస్తున్నారన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ఎక్కడ పోటీ చేసి ఎంపీగా గెలిచారో తెలుసుకొని మా అభ్యర్థిని విమర్శించాలన్నారు. దుబ్బాకుచెందిన రఘునందన్ ప్రస్తానం పటాన్‌చెరువు జడ్పిటిసిగా పోటీ చేయటంతోనే ప్రారంభమైందన్నారు. మంచి వాగ్ధాటిగా పేరున్న రఘునందన్ రావు ఈలాంటి చౌకబారు విమర్శలు చేయటం తగదన్నారు. విమర్శలురాజకీయంగా గుణత్మాకంగా ఉండాలని, అర్థపర్థం లేని విమర్శలు చేయవద్దన్నారు. రఘునందన్‌రావు బిజెపిలో చేరకముందే పార్టీలో పనిచేస్తున్న వంగ రాంచంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, బాలేష్ గౌడ్, దూది శ్రీకాంత్‌రెడ్డిలు ఉన్నా వారికి ఎంపిగా అవకాశం ఇవ్వకుండ పార్టీ నీకు ఎందుకు ఇచ్చిందో ఆత్మవిమర్శచేసుకోవాలన్నారు. బిఆర్‌ఎస్ అభ్యర్థిపై



లేనిపోని అపోహలు సృష్టించి గెలువాలని చూసే రఘనందన్‌రావుకు మెదక్ పార్లమెంట్‌లో ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. ఈసమావేశంలో బిఆర్‌ఎస్ నేతలు నగేశ్, మెరుగు మహేశ్, యాదగిరి, రజనికాంత్‌రెడ్డి, శ్యామ్, మహిపాల్‌గౌడ్, బామ్‌జాని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.



స్ధానికులు భాదితులు తెలిపిన వివరాల ప్రకారం ఖిలాషాపురం గ్రామానికి చెందిన బండి శంకర్ పద్మలు గ్రామంలోని ఓ కిరాయి ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.ఇదే క్రమంలో శనివారం పద్మ ఇంట్లో పనులు చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో నిత్యవసర సరుకులతో పాటు ఇతర వస్తువులు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో ఎవరికి ప్రాణహాని జరగకపోవడంతో అందరు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా భాదితుడు శంకర్ మాట్లాడుతూ షార్టు సర్క్యూట్‌తో సుమారు రూ. 80 వేల ఆస్తి నష్టం జరిగిందని తనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నాడు.

## కత్తితో దాడిచేసిన వ్యక్తి అరెస్టు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామంలో కత్తితో దాడి చేసిన వ్యక్తిని పోలీసులు శనివారం అరెస్టు చేసారు. ములుకనూరు ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల మేరకు ములుకనూరు గ్రామానికి చెందిన చిదురాల అర్జున్ అనే వ్యక్తిపై మండలంలోని వంగర గ్రామానికి చెందిన కమ్మగోని సాయి అనే వ్యక్తిని కత్తితో దాడిచేసాడు. బాధితుడు అర్జున్ పోలీసులకు పిర్యాదు చేయగా నిందితున్ని పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బాధితుడు అర్జున్ నిందితుడు సాయికి మధ్య డబ్బుల విషయంతో గొడవతోనే దాడి జరిగినట్లు తెలుస్తుంది.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/కొత్తగూడ:** ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించాలని జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాద్ కేకన్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన సందర్బంగా శనివారం మండల కేంద్రంలో పోలీసుల కవాతు చేశారు. ఈ సందర్బంగా ఎస్పీ సుదీర్ రాంనాద్ కేకన్ మాట్లాడుతు పార్లమెంట్ ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా సజావుగా సాగేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. ప్రజలు దైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించాలని సూచించారు. సమస్యత్మక, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో అవాంఛనియ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరైన ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. అనంతరం మావోయిస్టల సమాచారం పోలీసులకు తెలపాలని సూచిస్తూ ముద్రించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. గ్రామాల్లో తుపాకులతో మావోయిస్టులు సంచరిస్తే పోలీసులకు తెలియపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, గుడూరు సిఐ బాబు రావు, మహబుబాబాద్, బయ్యారం సిఐలు, గుడూరు, కొత్తగూడ, గంగారం ఎస్ఐ లు నగేష్, దిలీప్, రవి కుమార్, ఇతర మండలాల ఎస్ఐలు, సిఆర్‌పిఎఫ్ బలగాలు పాల్గోన్నారు.

## ప్రతిపక్షాలను బలహీనపర్చేందుకు బిజెపి కుట్ర



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రతిపక్షాలను బలహీన పర్చేందుకు బిజెపి కుట్ర చేస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థల్ని సైతం దుర్వినియోగం చేస్తుందని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మండిపడ్డారు. మోడీ నిరంకుశ దోరణులకు వ్యతిరేకంగా నిరసనలను వామపక్షాలు పిలుపునివ్వగా శనివారం సిపిఎం ఆద్వర్యంలో నెహ్రూపార్కు వద్ద ధర్నా నిర్వయించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ మోడి నిరంకుశ విధానాలను అవలంబిస్తూ ప్రతిపక్షాలు లేకుండా చేయాలనే ఆలోచనతో ఈడి, సిబిఐ లాంటి సంస్థల్ని సైతం వాడుకుంటుందన్నారు. ప్రతిపక్షాలపై నిర్భందంగా వ్యవమరిస్తూ దేశ ప్రజల్ని బయబ్రాంతులకు గురి చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇ ఆహేల్య, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటి సభ్యులు బూడిద గోపి, ఎస్ విజేందర్, దర్మబిక్షం, డి సందీఫ్, వెంకటమల్లయ్య, వినోద్, ఆనంద్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫిషరీస్ మెన్ కార్యదర్శిగా సొప్పరి రాజేష్

**ప్రజాపక్షం/దామెర:** రాష్ట్ర ఫిషరీస్ మెన్ కార్యదర్శిగా మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన సొప్పరి రాజేష్‌ను రాష్ట్ర ఫిషరీస్ మెన్ కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ ఆదేశాలు జారీ చేయగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తానన్నారు. తనకు కీలకమైన కార్యదర్శి పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జాతీయ పెద్దలు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క, కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్‌గా సుజాత

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్‌గా దామల్ల సుజాత నియమితులైయ్యారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వలు వెల్లవడ్డాయి.



కాగా ఇక్కడ సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వర్తిస్తున్న తస్లిమా మహ్మద్ శుక్రవారం రోజున ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుపడి అరెస్టు అయిన విషయం విధితమే. ఆమె స్థానంలో ములుగు ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వర్తిస్తున్న దామల్ల శారదను మహబూబాబాద్ ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్‌గా బాద్యతలు అప్పగిస్తూ రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు ఉత్వర్వులు ఇచ్చారు. ఈ మేరకు ఆమె శనివారం ఇక్కడి కార్యాలయంలో బాద్యతలు స్వీకరించారు.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ

**ప్రజాపక్షం/కొత్తగూడ:** శనివారం మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల నోటిపికేషన్ నేపథ్యంలో ఎస్పీ గారి అద్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ జరుగుతున్న సందర్బంలో



ఓ వృదాప్య మహిళ తివ్ర ఎండకు సోమ్మసిల్లి పడిపోగ గమనించిన గుడూరు ఎస్ఐ నగేష్ వృదాప్య మహిళను అసుపత్రికి తిసుకేళ్ళి మానవత్వం చాటుకున్నారు. దింతో మండల ప్రజలు సలాం పోలీసన్న అంటు అబినందించారు.

# పదవ తరగతి పరీక్షకేంద్రాలు ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలో మల్లికుదుర్ల,కన్నారం,పీచర,ఎర్రబెల్లి,గురుకులపాఠశాల,కస్తూర్భాగాంధిపాఠశాల,వేలేరు పాఠశాలలకు సంబందించిన పదవతరగతి విధ్యార్థులు వేలేరు మండలకేంద్రంలోని జిల్లాప్రజాపరిషత్ పాఠశాల,సేయింట్‌ఫ్రాన్సిస్ పాఠశాలలలో చీఫ్‌సూపరింటెండెంట్‌లు గౌరిశెట్టి రాజన్న,ఎండి నయీంపాష,డిపార్టుమెంటల్ ఆఫీసర్లు రాజు,గ్జేవియర్ ఆద్వర్యంలలో జరుగుతున్న పదవతరగతి పరీక్షాకేంద్రాల వద్ద వేలేరు ఎస్సై హరిత గట్టిబందోబస్తునిర్వహణలో భాగంగా శనివారం గణితశాస్త్రం పరీక్ష సంధర్భంగా జిల్లా స్పెషల్ ఫ్లైయింగ్‌స్క్వాడ్ రాధ బ్రుందం ఆద్వర్యంలో పరీ



క్షాకేంద్రాలను తనిఖీచేశారు ఈసంధర్భంగా రాధ మాట్లాడుతూ పరీక్షకేంద్రాలవద్ద పోలీసులు గట్టిబందోబస్తునునిర్వహించడం జరిగిందని ఎలాంటిఅవాంచనీయసంఘటనలకు తావులేదని విధ్యార్థులు సజావుగానే పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదంలో ఒకరి మృతి

**ఘప్రజాపక్షం/పర్వతగిరి:** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఒకరు మృతిచెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని ముంజలకొండ తండాలో విద్యుత్ ప్రమాదవశాత్తు వెంకన్న మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నయాక్ మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రమాదానికి గురై మృతిచెందిన వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముంజాలకుంట తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రవి, బూత్ కన్వీనర్



బానోతు తిరుపతి, కల్లెడ గ్రామ పార్టీ అద్యక్షుడు ముదురు కోళ్ల రమేశ్, బూత్ కన్వీనర్లు నీలం శ్రీనివాస్, దండపల్లి సైదులు, మాజీ ఎంపిటీసీ చేతిరాం, ఏరియా నాయక్, కాంగ్రెస్ నాయకులు యాకయ్య, ప్రసాద్, రమేశ్ వెంకన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# ఎంజీఎం హైస్కూల్లో ముందస్తు హోలీ సంబురాలు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ నందు వివిధ రకాల రంగులు పూలతో విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా ఒకరికొకరు ఆపాదించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ హోళి పండుగను భారతదేశ ప్రజలు ప్రతి ఏటా పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజు జరుపుకుంటారని హోళి అనగా అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని, ఈరోజు రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోళి కి ముందు రోజు కాముని దహనం పేరుతో చలిమంటలు వేయడం ఆనవాయితీ అని,



సుఖం, దుఃఖం, సంతోషం, విచారం వీటన్నింటి మేలు కలయికే మన ఈ రంగుల జీవితం అని తెలియజేశారు. అనంతరం విద్యార్థిని,విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంహెచ్‌పిఎస్ వ్యవస్థాపకులు మైస ఉపేందర్

**ప్రజాపక్షం/వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర సాధనకోసం బడుగుబలహీల వర్గాలకు అండగా నేనున్నాని అహర్నిశలు పేదల అభివృద్ధి కోసం విధ్యార్థి దశ నుండి నేటివరకు నిలబడి పోరాడిన నాయకుడు పిడమర్తి రవికి సికింద్రాబాద్ కంటోన్మెట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా లేదా వరంగల్ ఎంపి అభ్యర్థిగా నైనా కాంగ్రెస్ పార్టీ టికెట్ కెటాయించాలని మాదిగ హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పిఎస్) వ్యవస్థాపకులు మైస ఉపేందర్ మాదిగ కోరారు. వారిని వ్యతిరేకించి పేదలకు అండగా ఉంటూ అన్నివర్గాలకు సమన్యాయం చేసేఉద్దేశంతో కాంగ్రేస్ పార్టీలో చేరిన మాదిగ ముద్దు బిడ్డ అయిన డాక్టర్ పిడమర్తి రవికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్తిగా లేక వరంగల్ ఎంపి అభ్యర్తి స్థానాలలో ఏదో ఒక చోట కాంగ్రేస్ పార్టీ నుండి పిడమర్తి రవికి టికెట్ ఇచ్చి మాదిగ పోరాట బిడ్డలను గుర్తించాలని మైస ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు.